www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 | సంచిక : 16 | 15-01-2024 | పుటలు : 4

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



**12.01.24 (మీడియా సెల్)**

తనదైన భావజాలంతో స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిగా నిలిచారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. శుక్రవారం యూనివర్సిటీ ఈసీ హాల్లో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాల్లో వీసీ హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విశ్వంలో ప్రతి ఒక్క దేశం.. ప్రతి ఒక్క వ్యక్తి స్వామి వివేకానందుడిని ఎంతగానో గౌరవిస్తారు. ఎందు కంటే భారతదేశం తరపున అమెరికా వెళ్లి అక్కడి ప్రజలందరిచేత తన మాట తీరుతో అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. మన దేశంలో ఆధ్యాత్మిక విషయాల గురించి, సనాతన ధర్మం గురించి విశ్వానికి ఎంతో చక్కగా వివరించారు.ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటారన్నారు. ఇదే రోజున 'జాతీయ యువజన దినోత్సవం'గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వివేకానందునికి యువతతో చాలా లోతైన అనుబంధం ఉందని, అందుకే తన పుట్టినరోజు యువతకు అంకితం ఇవ్వబడిందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, యూనివర్సిటీ ఈసీ మెంబర్స్ గంధం నారాయణరావు, ఆచార్య పి సురేష్ వర్మ, డా.పి. విజయనిర్మల, డా.కె.నూకరత్నం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.ఎం.గోపాలకృష్ణ విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



సుఖసంతోషపర్వ
సూర్యోదయం!
సకలజన మహోదయం!!
సంక్రాంతి సర్వశుభోదయం!!!

అందరికీ మకర సంక్రాంతి
పండుగ
శుభాకాంక్షలు!!

ఆచార్య
**కె.పద్మరాజు,ఉపకులపతి**
ఆదికవినన్నయ
విశ్వవిద్యాలయం,
రాజమహేంద్రవరం.



**భోగి, సంక్రాంతి, కనుమ పర్వదిన శుభాకాంక్షలు!!**

**- నన్నయవాణి**

## సెపక్ తక్రా పోటీలను ప్రారంభించిన వీసీ పద్మరాజు



ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సెపక్ తక్రా మెన్ యూనివర్సిటీ టీమ్ సెలకన్స్ ను వీసీ ఆచార్య కె.పద్మరాజు ప్రారంభించారు. గురువారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జరిగిన సెపక్ తక్రా వీసీ ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎంతో కష్టమైన సెపక్ తక్రా గేమ్ లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలలో విజయం సాధించాలని అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గోదావరి జిల్లాల్లోని నైపుణ్యం కల క్రీడాకారులకు చక్కని వేదిక గా మారిందన్నారు. మారుమూల ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని తెలిపారు. సెపక్ తక్రా పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరచిన ఏడుగురు విద్యార్థులను యూనివర్సిటీ టీమ్ గా ఎంపిక చేసారు. వీరిలో టి.షణ్ముక్ శ్రీ వంశీ, కె. పవన్ కుమార్, సిహెచ్చ మోహన్ కృష్ణ, టి.బాలయేసు, జె.బాలనాగేశ్వరరావు, ఎం.దుర్గాచందు, కె.వెంకటసత్యసూర్య లను యూనివర్సిటీ సెపక్ తక్రా టీమ్ గా ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. సల్మాన్ దేవానంద్, అబ్జర్వర్ సిహెచ్.సుబ్రహ్మణ్యం, మెంబర్ టి.యోగశ్రీ, స్పోర్ట్స్ బోర్డ్ కోఆర్డినేటర్ డా.బి.రామ్ గోపాల్ ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## మంచిమాట

గడిచిన కాలమే గతాన్ని పూడ్చిపెట్టుగాక, అనంతమైన భవిష్యత్తు మీ ముందుంది.

"Let the dead past bury its dead" The infinite future is before you.

**- స్వామి వివేకానంద**



**యువజన దినోత్సవం**
**స్వామి వివేకానంద జయంతి**
**(జనవరి 12)**

# సంపాదకీయం



## సంక్రాంతి

క్రాంతి అంటే ప్రవేశం. అడుగుపెట్టటమని అర్థం. క్రాంతితో కూడుకున్నదే సంక్రాంతి. సూర్యుని మకర రాశి ప్రవేశమే సంక్రమణం.ఒక రాశి నుంచి మరొక రాశి లోనికి సూర్యుడు ప్రవేశించటమే సంక్రమణం! సమ్యక్ క్రాంతి... సంక్రాంతి!!

మంచుతో తడిసిన బంతిపూలు, చల్లగాలులు. పంట చేతికొచ్చే కాలం. ఇల్లు, నీళ్లు, పొలం ఇవే అన్నదాత సౌభాగ్యం. పొలాలు సజల స్పర్శతో పచ్చదనమెక్కి పంటలు పండుతాయి. ఈ కాలంలో రైతు ముఖం ధాన్యకాంతితో మెరిసిపోతుంది.ధనుర్మాస సంగీతంతో.. హరిదాసులు, గంగిరెద్దులు, కొమ్మ దాసులు, భోగిమంటలు, పిడకల దండలు, కొత్త బట్టలు, పిండి వంటలు... ముంగిట్లో ముగ్గులు, ఇంట్లో మమతల ఇంద్రధనువు.. ఇదే పల్లె పండుగ. ముగ్గుల పండుగ. ముదితల పండుగ. రైతుల పండుగ.

పిల్లలకు సెలవుల సంబరం, అంబరాన ఎగిరే పతంగం.కోళ్ల పందాలు, ప్రభల అందాలు, కోలాటాలు... సంక్రాంతి అంటే మన ఊరి జ్ఞాపకాలు, అనుభూతులు! ఉద్యోగ వ్యాపారాల రీత్యా ఎక్కడున్నా ప్రతి మనిషికి ఓ సొంతూరు ఉంటుంది. ఎక్కువ మందికి అది పల్లెటూరే అయి ఉంటుంది. తప్పటడుగులతో దాటిన ఇంటిగడప,బాల్యంలో బోర్లా పడ్డప్పటి మట్టి వాకిలి, అక్షరాలు దిద్దిన బడి, దణ్ణం పెట్టుకున్న గుడి, స్నానాలు చేసిన చెరువు, ముంజకాయ బండితో తిరిగిన పొలంగట్లు, రంగులేసిన ఎద్దులబళ్ళు, వంటింట్లో అరిసెలు, జంతికలు, సున్నుండలు... ముంగిట్లో భోగి మంటలు, ఇంట్లో పిండి వంటలు.. ఇదీ సంక్రాంతి సంబరం! పాతదనం పోయి కొత్తదనానికి స్వాగతం పలుకుతాం. ప్రకృతిలో ఒక నూతన ఉత్తేజం కనిపిస్తుంది.

ఒకనాటి పండుగలోని విశేషాలు ఇప్పుడు లేకపోవచ్చు. సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పద్ధతులు వచ్చినప్పుడు కొన్ని పాతవి అంతరిస్తాయి. అంతరించిన అంశాల గురించి చింతించనవసరం లేదు.వాటికి సంబంధించిన తీపి గుర్తులు మరొకచోట మరో విధంగా భద్రంగానే ఉంటాయి. మేధస్సు విజృంభించి మనిషి భూగోళాన్ని దాటి విస్తరించినప్పుడు ప్రకృతికి దూరంగా జరిగి కొన్ని అందాలకు శాస్త్రీయ సమాధానాలు చెబుతాడు. అయితే మనిషి ఎప్పుడూ గతంలోకి తొంగి చూస్తూనే ఉంటాడు. ఒకనాటి జ్ఞాపకాలని, శిథిలమైన సంస్కృతి ఆనవాళ్లను తవ్వితీసి పునర్నిర్మించాలని భావిస్తూనే ఉంటాడు.

కావున ప్రకృతిలోని ప్రతి అందాన్ని ఆస్వాదించే మానసిక స్థితే పండుగల్లోని పరమార్థం! అసలు ప్రశాంతమైన మనసుతో ఉండగలిగితే మనిషికి ప్రతిరోజూ పండుగే! ఉదాత్తమైన ఆలోచనల్ని సంక్రాంతికి మన జీవితాల్లోకి ఒంపుకుందాం! నింపుకుందాం!!

## వీసీ పద్మరాజును కలిసిన కలెక్టర్ మాధవీలత



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె పద్మరాజు ను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవి లత మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా విశ్వవిద్యాలయంలో విచ్చేసిన కలెక్టర్ మాధవీలత వీసీ పద్మారాజును కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి జగదీష్, రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ పాల్గొన్నారు.



## నన్నయలో క్రాస్ కంట్రీ సెలక్షన్స్

ఆదికవి నన్నయ యూనివర్సిటీ లో క్రాస్ కంట్రీ మెన్ అండ్ ఉమెన్ ఇంటర్ కాలేజ్ కం యూనివర్సిటీ టీం సెలక్షన్స్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ తరపున నిర్వహించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి సుధాకర్, ప్రిన్సిపాల్ డా పి విజయనిర్మల క్రాస్ కంట్రీ పరుగు పందెలను ప్రారంభించారు. క్రాస్ కంట్రీ లో ప్రతిభ కనబరిచిన మెన్ ఆరుగురు ఉమెన్ ఆరుగురు ను ఎంపిక చేసి ఆల్ ఇండియా క్రాస్ కంట్రీ కి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీగా డా కె బాల సత్యనారాయణ, డా ఆవుగడ్డ సత్యనారాయణ, సెలక్షన్స్ కమిటీ మెంబర్స్ గా అబ్జర్వ్ గా డా. ఫణీంద్ర, సెలక్షన్స్ కమిటీ మెంబర్గా సిహెచ్ సుబ్రహ్మణ్యం, రాజానగరం పోలీస్ డిపార్ట్మెంట్ మరియు గవర్నమెంట్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ వాళ్ళ బృందం మరియు జిఎస్ఎల్ హాస్పిటల్ డాక్టర్స్ సిబ్బంది సహకారాలు అందించారు.



సంక్రాంతికి సమాజం
నిత్య నూతనం కావాలి!
జీవితాలు
కొత్త కళతో వెలగాలి!
చదువుల చెట్టు
విజేతల పంటనివ్వాలి!
ఆలోచనలు
శాంతిమయం కావాలి!

**అందరికీ మకర సంక్రాంతి**

**శుభాకాంక్షలు!!**

**ఆచార్య జి.సుధాకర్,రిజిస్ట్రార్**
**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం**

## ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ క్యాంప్ విజయవంతం



సాహసయత్రలో పాల్గొన్న వారిని అభినందిస్తున్న వీసీ

**09.01.24 (మీడియాసెల్)**

మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ లోని అటల్ బిహారీ వాజపేయి ఇన్సిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ ఎలైడ్ స్పోర్ట్స్ సెంటర్ పోంగ్ డ్యాంమ్ వద్ద నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ క్యాంప్ ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేశారని వీసీ ఆచార్య కె.పద్మరాజు అభినందించారు. మంగళవారం యూనివర్సిటీలో వీసీ ఆచార్య కె.పద్మరాజు ఎన్.ఎస్.ఎస్. అడ్వెంచర్ క్యాంప్ కు హాజరైన విద్యార్థులను అభినందించి వివరాలను తెలియజేసారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో పది మంది విద్యార్థిని విద్యార్థులు మరియు ఒక ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ క్యాంప్ విజయవంతంగా పూర్తి చేసారని అన్నారు. 19.12.23 నుండి 28.12.23 వరకు హిమాచల్ ప్రదేశ్ లోని అటల్ బిహారీ వాజపేయి ఇన్సిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ ఎలైడ్ స్పోర్ట్స్ సెంటర్ పోంగ్ డ్యాంమ్ వద్ద స్విమ్మింగ్, క్యాకింగ్, సర్ఫింగ్, బోటింగ్ మరియు ట్రెక్కింగ్ లలో సాహసంగా ప్రతిభను కనపరిచారని తెలిపారు. ఈ సాహస యాత్రలో డా.ఎన్.రాజశేఖర్ ఎన్.ఎస్.ఎస్ పీఓ, ఐ.ఆనందబాబు ఎం.ఎస్.ఎన్.క్యాంపస్ కాకినాడ, ఎస్.సందీప్ నన్నయ క్యాంపస్, ఎస్.జానకిరామ్ నన్నయ క్యాంపస్, జి.ఆది ఎ.ఎస్.ఎన్.ఎం. పాలకొల్లు, పి.దుర్గాగణేష్ బి.వి.రాజు కాలేజ్ ఆఫ్ సైన్స్ భీమవరం, సి.హెచ్.శరిష్మా గైట్ కాలేజ్, పి.సాయి రత్నం ఆర్ట్స్ కాలేజ్ రాజమండ్రి, ఆర్.ఉషా ఎస్.వి.ఎస్.డిగ్రీ కాలేజ్ కిర్లంపూడి, కె.హర్షిణీ ఆదిత్య డిగ్రీ రాజమండ్రి, ఎస్.లక్ష్మీదేవి డి.ఎన్.ఆర్.కాలేజ్ ఫర్ ఉమెన్ పాలకొల్లు నుండి వాలంటీర్లు చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. మైనస్ రెండు డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న తమ సాహస యాత్రను సాగించారని వీసీ అభినందించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ ఆచార్య వై.శ్రీనివాసరావు ప్రోగ్రామ్ ఆఫీసర్ కు, వాలంటర్స్ కు అభినందనలు తెలియజేసారు.

# కాకినాడలో ఓటరు నమోదు అవగాహన సదస్సు

**09.01.24 (మీడియాసెల్)**
కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్ లో మంగళవారం ఈనాడు-ఈటీవీ, రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగ సంయుక్త ఆధ్వర్యంలో ఓటరు నమోదు పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ అధ్యక్షత వహించారు. కాకినాడ రూరల్ తహసిల్దారు వీరవల్లి మొరార్జీ ముఖ్యఅతిథిగా హాజరై 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేశారు. యువత ఓటు హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.




ఆచార్య ప్రిన్సిపాల్ ఆచార్య ప్రశాంతిశ్రీ మాట్లాడుతూ కుల, మత, వర్గ, ప్రాంతీయ బేధాలు లేకుండా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా ఓటు వేయాలని కోరారు. ఓటు హక్కు సక్రమ వినియోగంతో సుపరిపాలనకు శ్రీకారం చుట్టువచ్చని అన్నారు. రాజనీతి మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కొమ్మర జోసఫ్ స్టీఫెన్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్నవారు సమీప పోలింగ్ కేంద్రంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లను సంప్రదించి ఓటు ఉన్నదో లేదో పరిశీలించుకోవాలని, ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువను తెలియజేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సదస్సులో రెవెన్యూ అధికారులు, సిబ్బంది అక్కడికక్కడే పలువురు విద్యార్థులచే ఓటు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం. నాని బాబు, డాక్టర్ కే. హరిబాబు, డాక్టర్ ఎం. గోపి, ఆర్థిక శాస్త్ర సహాయ ఆచార్యులు వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులలో ఓటు హక్కు ప్రధానమైనదని, డాక్టర్ బి..ఆర్. అంబేద్కర్ పౌరులకు ఓటు హక్కు కల్పించాలని పోరాడిన ఫలితమే ఈరోజు వయోజనులైన వారందరూ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుంటామని, నిస్వార్థపరులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటామని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి అందరూ ముందుకు వస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విద్యార్థులు విద్యార్థులు ఓటర్లుగా నమోదయ్యారు.

---

## కాకినాడలో ఓటరు నమోదు అవగాహన సదస్సు



కాకినాడ ఎంఎస్ఎన్ క్యాంపస్ లో మంగళవారం ఈనాడు-ఈటీవీ, రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగ సంయుక్త ఆధ్వర్యంలో ఓటరు నమోదు పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ అధ్యక్షత వహించారు. కాకినాడ రూరల్ తహసిల్దారు వీరవల్లి మొరార్జీ ముఖ్యఅతిథిగా హాజరై 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేశారు. యువత ఓటు హక్కును వినియోగించుకుని దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.
ఆచార్య ప్రిన్సిపాల్ ఆచార్య ప్రశాంతిశ్రీ మాట్లాడుతూ కుల, మత, వర్గ, ప్రాంతీయ బేధాలు లేకుండా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా ఓటు వేయాలని కోరారు. ఓటు హక్కు సక్రమ వినియోగంతో సుపరిపాలనకు శ్రీకారం చుట్టువచ్చని అన్నారు.
రాజనీతి మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ కొమ్మర జోసఫ్ స్టీఫెన్ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్నవారు సమీప పోలింగ్ కేంద్రంలోని బూత్ లెవెల్ ఆఫీసర్లను సంప్రదించి ఓటు ఉన్నదో లేదో పరిశీలించుకోవాలని, ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజాస్వామ్యంలో ఓటుకున్న విలువను తెలియజేశారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సదస్సులో రెవెన్యూ అధికారులు, సిబ్బంది అక్కడికక్కడే పలువురు విద్యార్థులచే ఓటు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎం. నాని బాబు, డాక్టర్ కే. హరిబాబు, డాక్టర్ ఎం. గోపి, ఆర్థిక శాస్త్ర సహాయ ఆచార్యులు వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజ్యాంగంలో పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులలో ఓటు హక్కు ప్రధానమైనదని, డాక్టర్ బి..ఆర్. అంబేద్కర్ పౌరులకు ఓటు హక్కు కల్పించాలని పోరాడిన ఫలితమే ఈరోజు వయోజనులైన వారందరూ ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు వివరించారు.
ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్తులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, దాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకుంటామని, నిస్వార్థపరులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకుంటామని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి అందరూ ముందుకు వస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది విద్యార్థులు విద్యార్థులు ఓటర్లుగా నమోదయ్యారు.


## వివేకానంద స్ఫూర్తి ప్రదాత




ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు యువతకి స్ఫూర్తి ప్రదాత సత్ప్రవర్తన కి మార్గదర్శకులు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నేషనల్ యూత్ డే ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ ప్రిన్సిపల్ ఎస్ ప్రశాంతి శ్రీ మాట్లాడుతూ" భారతదేశంలో ప్రస్తుతం యువత ఎక్కువమంది ఉన్నారు మన దేశ అభివృద్ధిలో వీళ్లు కీలక పాత్రధారులుగా ఉన్నారు అటువంటి యువత స్ఫూర్తి ప్రధాత అయిన స్వామి వివేకానంద గారిని స్ఫూర్తిగా తీసుకొని సత్ప్రవర్తనని కలిగి ఉండి దేశ ఔన్నత్యానికి అలాగే దేశ సమగ్రతకు వారి వ్యక్తిగత జీవితంలో లక్ష్యాలు నేర్పరచుకుంటూ దేశాభివృద్ధికి కూడా దోహదం చేస్తూ భావితరాలకు విలువలు కలిగిన భారతదేశాన్ని మోసుకెళ్ళే బాధ్యత ప్రస్తుత యువత మీద ఉంది అని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సమితి అధికారులు డా.శ్రీదేవి, డా హరిబాబు మరియు అధ్యాపకులు డా. అజయ్ రతన్, డా. స్టీఫెన్, కె వి ప్రసాద్, డా.నానిబాబు, మహమ్మద్ నదీం , డా హారిక, డా అప్పారావు తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## నన్నయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ దీప్తి

ఆదికవి నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎస్ దీప్తి ని నియమిస్తూ వీసీ ఆచార్య కె పద్మరాజు ఉత్తర్వులు జారీ చేశారు. విశ్వవిద్యాలయ భవనాల నిర్మాణం, అభివృద్ధి పనులలో భాగస్వామ్యం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ దీప్తి పంచాయత్ రాజ్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా నియమితులైన దీప్తి కి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, అధికారులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసారు.



# వీసీ పద్మరాజుకు శుభాకాంక్షలు

**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె పద్మరాజు కు వివిధ సంస్థల ప్రతినిధులు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.**


డా. రాజ్ కుమార్ (చైర్మన్‌సెయింట్ మేరీస్ గ్రూప్ అఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ )


శ్రీనివాస్ - ప్రముఖ్ వివేకానంద కేంద్రం -కన్యాకుమారి


వి.ఎస్.ఎమ్ కాలేజ్ యాజమాన్యం-రామచంద్రపురం

# ఎన్‌ఎస్‌ఎస్ సాహసయాత్ర అభిప్రాయాలు




## ఉత్సాహంగా జరిగిన సాహస యాత్ర



నిజంగానే ఇది చాలా సాహసం ఉత్సాహం ఉద్వేగంతో కూడుకున్న యాత్ర. విద్యార్థులందరూ తెల్లవారుజామున మంచులో రన్నింగ్ వ్యాయామాలు చేస్తూ చాలా చురుగ్గా క్రమశిక్షణగా ఉండేవారు. తీవ్రమైన చలిలో నీటిలో ప్యాకింగ్, సర్ఫింగ్ వంటి క్రీడల్లో పాల్గొనడం నిజంగా సాహసమే. నిజంగా ఇటువంటి సాహస యాత్రలు విద్యార్థులకు ఎంతో అవసరం. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థుల్లోని సృజనాత్మకత ఆలోచనలు ఆచారాలు సాంప్రదాయాలు అలవాట్లు తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది. విద్యార్థులకు ఇది ఒక కొత్త అనుభూతిని మంచి జ్ఞాపకాన్ని ఇచ్చింది. ఎన్‌ఎస్‌ఎస్ కల్పించిన అవకాశానికి ధన్యవాదాలు.

**డా.ఎన్. రాజశేఖర్**
**ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్**

## ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయినందుకు గర్విస్తున్నాను



ఇప్పటివరకు నేను చూడని అతిపెద్ద పాంగ్ డ్యాం ను చూసే అదృష్టం ఈ క్యాంపు ద్వారా నాకు దక్కింది. ఈ శిబిరం యొక్క ప్రయాణం ఉదయం చాలా కూల్ వెదర్ లో ప్రారంభమైంది. ఉదయం కొన్ని ఫిట్‌నెస్ వ్యాయామాలు చేసాము. శిక్షణ, స్పోర్ట్స్ ఎక్స్‌పీరియన్స్ వంటి సూచనలు అందించారు. అక్కడ వసతి, ఆహారం మరియు కొన్ని ఇతర కార్యకలాపాలు చాలా అందంగా ఆహ్లాదకరంగా ఆనందంగా ఉన్నాయి. ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ అయినందుకు గర్విస్తున్నాను. ఈ సాహస యాత్ర నా జీవితంలో గొప్ప అనుభవాన్ని మంచి జ్ఞాపకాలను మిగిల్చింది. అందరికీ ధన్యవాదాలు.

**పి. సాయిరత్న**
**గైట్ కాలేజ్ రాజమండ్రి**

## క్యాంపును జీవితంలో మరువలేము



ఆదికవి నన్నయ విశ్వవద్యాలయము ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ సెలక్షన్ లో సెలెక్ట్ అయ్యి 2023 డిసెంబర్ 19 నుండి 28 వరకు హిమాచల్ ప్రదేశ్ లోని పోంగ్ డేం లో జరిగిన 10రోజుల క్యాంప్ లో పాల్గొన్నాను. క్యాంప్ కి వెళ్ళడం నాకు చాలా సంతోషంగా ఉంది మేము మొత్తం 10 మంది వెళ్ళాం మాలాగానే అక్కడికి ఇంకో 4 టీంలు కూడా వచ్చాయి. మేము మొత్తం 50మంది వెళ్ళాం మేము అక్కడ నీటి కి సంబందించిన క్రీడలు నేర్చుకున్నాం. అలానే మేము అక్కడ టీమ్ వర్క్ ,డిసిప్లిన్,టీమ్ కోఆర్డినేషన్ లాంటి ఎన్నో విషయాలు నేర్చుకున్నాం ,మేము ముఖ్యం గా అక్కడ స్విమ్మింగ్ బోటింగ్ లాంటి ఎన్నో కొత్త కొత్త విషయాలు నేర్చుకున్నాం అక్కడ గడిపిన ఆ 10రోజులు మేము మా జీవితం లో మరువలేనివి.

**పి దుర్గా గణేష్,**
**బీవీరాజు(విష్ణు) కాలేజ్, భీమవరం**

## క్యాంపులో చాలా ఆనందించాను



హిమాచల్ ప్రదేశ్ లోని పొంగ డ్యాం వద్ద పది రోజుల క్యాంపు చాలా ఆనందంగా గడిచింది కొత్త ప్రదేశంలో చల్లని వాతావరణంలో స్విమ్మింగ్, క్రాకింగ్, బోటింగ్ లలో చురుగ్గా పాల్గొన్నాను. క్యాంపు సహకరించిన అందరికీ ధన్యవాదాలు.

**కె.హర్షిణి,**
**ఆదిత్య డిగ్రీ కాలేజ్**



# ఇంజనీరింగ్ వర్క్‌షాప్

ఆదికవి నన్నయ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్, నిర్మాణ్ క్లబ్ ద్వారా జనవరి 7, 8, 9 వ తేదీలలో 3 రోజుల వర్క్‌షాప్‌ను టోటల్ స్టేషన్ మరియు జి.పి.ఎస్ తో సర్వేయింగ్ యొక్క అధునాతన పద్ధతులపై నిర్వహించారు.

ఈ వర్క్‌షాప్ విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సర్వేయింగ్‌లో ఇటీవలి సాంకేతిక పరిజ్ఞానాన్ని అర్థం చేసుకోవడం మరియు ఉపయోగించడంలో సహాయపడుతుంది. ఈ పరిజ్ఞానం విద్యార్థికి ఉపాధి అవకాశాలను పెంచడానికి మరియు సర్వేయింగ్ డొమైన్‌లో విజయవంతమైన వ్యవస్థాపకుడిగా మారడానికి సహాయపడుతుంది. ఈ వర్క్‌షాప్‌లో రిసోర్స్ పర్సన్‌లు కె.రమేష్, ప్రొడక్ట్ మేనేజర్, జియోమాటిక్స్ అండ్ ఇంజినీరింగ్, సరోజ్ కుమార్ విశ్వకర్మ, జియోమాటిక్స్ అండ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ మేనేజర్, ఆర్. అప్పారావు, సర్వీస్ ఇంజనీర్, జియోమాటిక్స్ అండ్ ఇంజినీరింగ్ తమ విజ్ఞానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.పి. వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్, సివిల్ ఇంజినీరింగ్ విభాగం కోర్స్ కోఆర్డినేటర్ సిహెచ్.శ్రీవర్మ, సివిల్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె.ఎస్.ఎస్.మౌనిక పాల్గొన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుని జ్ఞానాన్ని మెరుగుపరుచుకున్నారు.

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in